విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 26 : నాగారం 7వ వార్డు శిల్పానగర్‌లో వేంకటమరకత చంద్రమౌళీశ్వర హనుమాన్ దేవస్థానంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో శుక్రవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్లు కౌకుంట్ల అనంత్ రెడ్డి, సబిత,కె.దివ్య, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులుగౌడ్, సాయినాథ్‌గౌడ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

గడిమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ

మేడ్చల్ రూరల్: మేడ్చల్ మండలం మునీరాబాద్‌లో శుక్రవారం గడిమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ గణేశ్ పాల్గొన్నారు.

రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ఠ

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 26: గోకుల్‌నగర్‌లో శుక్రవారం రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మంత్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మాధవ్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి, జీకే హన్మంతరావు, మధుసూదన్, భాగ్యారావు, చిన్నయాదవ్, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పూజలు

మల్కాజిగిరి : సర్దార్‌పటేల్ నగర్‌లోని దేవాలయంలో శుక్రవారం జరిగిన నాగదేవత విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే మంత్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, మురుగేశ్,శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నమ్మకమైన నాయకుడు..

• ప్రజలకు బీఆర్ఎస్ నేతల పిలుపు

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి..

• ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల్లో జోరందుకున్న ప్రచారం

రామంతాపూర్, ఏప్రిల్ 26 : నమ్మకమైన నాయకుడు బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్, శ్రీరామకాలనీలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి రాగిడిని గెలిపించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు రేపాక కుమారస్వామి, మధుసూదన్‌రెడ్డి, ముస్తాక్,జంగయ్య, జహంగీర్, డాన్ శీను, శ్రీనివాస్‌రెడ్డి, సూరంశంకర్, పవన్, శ్రీనివాస్, ధనుంజయ్‌గౌడ్, సాగర్, టోని, ఆపిల్, గోపిచారి, సంధ్య, జానకి, స్వప్న, రాధమ్మ, లక్ష్మి, మంజుల, భాగ్య, సబిత, తదితరులు పాల్గొన్నారు.

• హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బీవీ చారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారానికి స్పందన..

మల్కాజిగిరి : ఇంటింటి ప్రచారానికి మంచి స్పందన ప్రజల నుంచి మంచి లభిస్తున్నదని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రిట్రీట్ కాలనీ, తిరుమల ఎన్‌క్లేవ్, సంపత్ చిత్తారి కాలనీల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మల్లేశ్‌గౌడ్, రాజు,నందిని, అన్నపూర్ణ, సాయిలత, గిరి తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, మీర్‌పేట్ డివిజన్లలో..

మల్లాపూర్ : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబానగర్ శక్తిసాయినగర్ కాలనీల్లో శుక్రవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కుంటి కృష్ణ, లక్ష్మీనారాయణ, వాసు గౌడ్, సతీశ్, రవిందర్‌నాయక్, రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.

• మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధి కైలాసగిరి చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, మహిళలు భారతి, జ్యోతి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ : గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

ఉప్పల్ డివిజన్‌లో..

ఉప్పల్ : ఉప్పల్ చిలుకానగర్, నాచారం డివిజన్లలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డికి మద్దతుగా నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్లపల్లి పరిధిలో...

చర్లపల్లి : మల్కాజిగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపించాలని కోరుతూ ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఏఎస్‌రావునగర్, చర్లపల్లి డివిజన్ల పరిధిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఏఎస్‌రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, కుమార్‌స్వామి, బాల్‌రాజు, రహీం,శేర్ మణెమ్మ, శిరీషారెడ్డి పాల్గొన్నారు.

కాప్రా డివిజన్‌లో..

కాప్రా : మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కాప్రా డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం సాయిబాబానగర్ సీ కాలనీలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశాయి. పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి,వెంకటేశ్, కొండల్‌గౌడ్, గౌస్,ఇంద్రయ్య,రవీందర్‌రావు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

నాగారంలో లక్ష్మారెడ్డికి ఓటేయాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 26; బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ నాగారం మున్సిపాలిటీ నాయకులు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు అన్నంరాజు శ్రీనివాస్, కౌకుంట్ల కృష్ణారెడ్డి, చిన్నంరాజు సాయినాథ్‌గౌడ్, సంపత్, లింగం, శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

కీసర బస్తీల్లో...

కీసర : బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశాను సారం కీసరలోని పలు బస్తీల్లో శుక్రవారం బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్, తుడుం శ్రీనివాస్, సుమన్, శ్రీనివాస్, రాఘవేందర్ పాల్గొన్నారు.

జవహర్‌నగర్ : 21వ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ప్రకాశ్ ఆధ్వర్యంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

మల్కాజిగిరి : అల్వాల్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్లాపూర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

ఉప్పల్ : చిలుకానగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాప్రా : సాయిబాబానగర్ 'సీ' కాలనీలో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులతో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి తదితరులు

అండర్-15 బ్యాడ్మింటన్ చాంపియన్ హంసిని

హంసినికి బహుమతులు అందజేస్తున్న జ్వాలాగుత్తా బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్ ఆరిఫ్

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 26: వేమూరి సుధాకర్ మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నీలో చదరం హంసిని చాంపియన్‌గా నిలిచింది. మొయినాబాద్‌లోని జ్వాలాగుత్తా బ్యాడ్మింటన్ అకాడమీలో ఈనెల 23 నుంచి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ పోటీలు జరుగుతున్నాయి. అండర్- 13 కేటగిరిలో చదరం హంసినితో వృందా రమేశ్ వేముల పోటీ పడగా 21-13, 21-8 స్కోర్‌తో హంసిని విజేతగా నిలిచింది. అండర్-15 విభాగంలో చదరం హంసిని విజయలక్ష్మితో పోటీ పడి 21-13,21-13 స్కోర్‌తో ప్రత్యర్థిని చిత్తు చేసి టైటిల్ కైవసం చేసుకుంది. ముగింపు వేడుకల్లో ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ ఆరిఫ్ పాల్గొని విజేతకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో టెక్నికల్ కమిటీ సభ్యులు పీపీఎల్ కుమార్, జ్వాలగుత్తా అకాడమీ నిర్వాహకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి

చర్లపల్లి, ఏప్రిల్ 26 : కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రచారం ముమ్మరం చేస్తున్నామని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్, అయ్యప్పనగర్, మధుసూదన్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పోచయ్యగౌడ్, నాగిళ్ల బాల్‌రెడ్డి, నర్సింహ, పెంటేశ్, రాజుగౌడ్, బాల్‌నర్సింహ, భానుచందర్, పాండు, కరుణాకర్,అరుణ, మున్నీ, శిరీషా, కవిత, ఇందిరా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డినగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు

కాంగ్రెస్‌లో చేరిన ఎలుగేటి మోహన్‌రెడ్డి

ఉప్పల్ : చిలుకానగర్ డివిజన్‌కు చెందిన ఎలుగేటి మోహన్‌రెడ్డి శుక్రవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, నేతలు లోకేందర్‌రెడ్డి, బండారి వెంకట్‌రెడ్డి, రమాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించండి

మల్లాపూర్, ఏప్రిల్ 26 : మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ అధ్యక్షుడు ఎనుముల మహేశ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని కైలాసగిరి, ఇందిరానగర్, నవోదయనగర్, రాజీవ్‌నగర్ కాలనీల్లో మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకొని నరేంద్ర మోదీని మూడో సారి ప్రధానిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పి. రమేశ్, బి. లక్ష్మణ్, నవీన్+యాదవ్, రాజేశ్వర్, సందీప్‌యాదవ్, బాల్‌రాజ్, లింగం, నరేశ్‌ముదిరాజ్, మురళీ చారి, మురళీధర్, జంగిటి శ్రీను, హరికృష్ణ, రాకేశ్, చంద్రమౌళి, మహేశ్, దశరథ్,ఉమారాణి, మారాణి, శశికళ, కృష్ణవేణి, మమత, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, మహేశ్‌కుమార్

సీఆర్‌పీఎఫ్‌లో విద్యార్థి అదృశ్యం

వైభవ్ హనుమాన్ టేకలే(ఫైల్)

జవహర్‌నగర్, ఏప్రిల్ 26: ఇంటి నుంచి బయటకు వెళ్లిన విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సీఆర్‌పీఎఫ్‌లో హనుమాన్ టేకలే హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ భార్యాపిల్లలతో కలిసి ఉంటున్నారు. హనుమాన్ టేకలే పెద్ద కుమారుడు వైభవ్ హనుమాన్ బొల్లారంలోని కేంద్రీయ విద్యాలయంలో 10వ తరగతి వరకు చదివాడు. ఈ నెల 25న వైభవ్ హనుమాన్ టేకలే (16) ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో వెతికి ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

సైదాబాద్, ఏప్రిల్ 26 : పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా రౌడీ షీటర్లకు సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయటంతోపాటు కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

శామీర్‌పేట, ఏప్రిల్ 26 : విద్యుదాఘాతానికి గురై ఎలక్ట్రీషియన్ మృతిచెందాడు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన లక్ష్మణ్ ఓ కాంట్రాక్టర్ వద్ద ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయిపల్లి జన చైతన్య వెంచర్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీలో లక్ష్మణ్ మూడు రోజులుగా పని చేస్తున్నాడు. అయితే అతను పని చేస్తున్న లైన్‌కు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

ఘట్‌కేసర్, పోచారంలో ముమ్మర ప్రచారం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 26 : మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, ఘట్‌కేర్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాయి. నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఉదయం, సాయంత్రం వేళల్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. పోచారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సురేందర్‌రెడ్డినగర్, నారపల్లి, తదితర కాలనీల్లో లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కారుగుర్తుకు ఓటువేసి మరోసారి కేసీఆర్‌కు మద్దతు పలకాలని సురేందర్‌రెడ్డి కోరారు.

ఘట్‌కేసర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో లక్ష్మారెడ్డికి మద్దతుగా వార్డుల్లో జోరుగా ప్రచారం చేశారు. కౌన్సిలర్లు, నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యుడు ఎండీ సిరాజ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పండ్లు విషతుల్యం..

• పక్వానికి రసాయనాలు వాడుతున్న వ్యాపారులు
• చోద్యం చూస్తున్న అధికారులు

ఎల్బీనగర్, ఏప్రిల్ 26: ప్రతియేటా వేసవి కాలం రాగానే మామిడిపండ్లకు డిమాండ్ ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు మామిడితో పాటు ఇతర పండ్ల పక్వానికి రసాయనాలు వాడుతూ విషపూరితంగా మారుస్తున్నారు. పండ్లను విషతుల్యం చేసి అందిస్తున్న వ్యాపారులను అరికట్టడంలో అధికారులు విఫమవుతున్నారు. కొత్తపేట లోని గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ యార్డును బాటసింగారానికి తరలించినప్పటికి కొందరు కొత్తపేట మోహన్‌నగర్ రోడ్డులో, మారుతీనగర్ వెళ్లే రోడ్డులోని కొన్ని భవనాలను అద్దెకు తీసుకుని పండ్ల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. మామిడి కాయలను మార్కెట్‌లోకి తెచ్చి ఇక్కడ ఇథిలిన్ ప్యాకెట్లతో ట్రేలలో ప్యాకింగ్ చేస్తూ కృత్రిమంగా పక్వానికి తెచ్చే కార్యక్రమాన్ని యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఇటీవల కొత్తపేట ప్రాంతంలో మార్కెట్‌పై టాస్క్‌ఫోర్సు అధికారులు చేసిన దాడుల్లో మామిడి కాయలను రసాయనాలతో ప్యాకెట్ల రూపంలో పెట్టి పక్వానికి తెచ్చేందుకు ప్యాకింగ్ చేస్తుండగా పట్టుకున్నారు. కొత్తపేట ప్రాంతంతో పాటుగా మామిడి కాయలను స్టోర్ చేస్తున్న పలు ప్రాంతాల్లో, బాటసింగారం మార్కెట్ యార్డుల్లోను పండ్ల పక్వానికి రసాయనాలను వాడుతున్నారు. ఈ వ్యవహారంలో మార్కెట్ యార్డులో మాత్రం నిబంధనల ప్రకారమే వ్యాపారాలను అనుమతిస్తున్నామని, పండ్ల పక్వానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మోతాదులో ఇథిలిన్ వాడుతున్నారని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి చిలుకా నర్సింహారెడ్డి తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించండి

కందుకూరు, ఏప్రిల్ 26 : ఎంపీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని సహాయ రిటర్నింగ్ అధికారి కందుకూరు ఆర్డీవో సూరజ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సమావేశపు హాలులో సెక్టార్, తహసీల్దార్ మన్సిపల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీల్‌ఓలు ఓటర్ స్లిప్పులను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేస్తున్నారని, స్లిప్పులను ఏ విధంగా పంపిణీ చేస్తున్నారో తనిఖీలు చేయాలని, ప్రతి ఓటరుకు స్లిప్పులు అందించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో నీరు, విద్యుత్, తాగునీరు, ర్యాంపులు, మూత్రశాలలు, మరుగుదొడ్ల వసతులను కల్పించాలన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలి

ఎల్బీనగర్ , ఏప్రిల్ 26: మోహన్‌నగర్ గ్రామంలోని ఎస్‌బీఎస్ కాలనీ వెళ్లే మార్గంలో వంద మీటర్ల పాటు నూతన డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయాలని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరుతున్నారు. గతంలో జీహెచ్‌ఎంసీ అధికారులకు, జలమండలి అధికారులతో గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలోనూ ఈ సమస్యపై వివరించడం జరిగిందని వారు తెలిపారు. చెరుకు భూషణం గౌడ్ నివాసం నుంచి మోహన్‌నగర్‌లో జెండా దిమ్మ వరకు పైప్‌లైన్ మాత్రమే గతంలో వేసిన ఆరు ఇంచ్‌ల లైన్లు మాత్రం ఉండటంతో ఇబ్బందులు కలుగుతున్నాయని వారు తెలిపారు. మోహన్‌నగర్ గ్రామంలో వన్‌ఫీట్ లైన్ వేసిన అధికారులు ఈ కొంతభాగం వేయకపోవడంతో పాటు డ్రైనేజీ సమస్యలు పెరిగిపోయాయని వారు తెలిపారు. నూతన పైప్‌లైన్ వేసి పరిష్కారం చూపాలని మోహన్‌నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరుతున్నారు.

ఇష్వా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి శిబిరాలు

వేసవి శిబిరంలో పాల్గొన్న విద్యార్థులతో నిర్వాహకులు

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 26 : భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రాథమికోన్నత పాఠశాలలో ఇష్వా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. భరతనాట్యం,ఆర్ట్స్, క్రాఫ్ట్స్, క్విజ్,ఫజిల్, ఫింగర్‌ప్రింట్స్, క్రీడలు, సంగీతంపై శిక్షణ ఇచ్చామని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు హైమంతీపాల్ సర్కార్ తెలిపారు. మేకలమండి, నల్లగుట్ట, బోయిగూడలలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో శిబిరాలు ఏర్పాటు చేశామని, షేక్‌పేట్, గచ్చిబౌలి, బ్రాహ్మణపల్లి, తూప్రాన్‌లో విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. మొత్తం 16 కేంద్రాల్లో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి అకాడమిక్ చదువుతోపాటు శిక్షణ ఇస్తున్నామని, పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జున్ రెడ్డి ఉచిత శిబిరం నిర్వహించిన ఫౌండేషన్ నిర్వాహకులు, వలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు.

రామానుజన్‌కు నివాళి

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ వర్ధంతి సంద ర్భంగా శుక్రవారం ఆయన చిత్ర పటానికి పలువురు ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– చర్లపల్లి

షిర్డీ సాయిబాబా మందిరంలో పూజలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 26: మల్కాజిగిరి సర్దార్‌పటేల్ నగర్‌లోని షిర్డీ సాయిబాబా మందిరంలో శుక్రవారం నూతన విగ్రహ ప్రతిష్ఠా పూజలు నిర్వహించారు. పలు రకాల హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో పీఠం కార్యదర్శి ముని పల్లె శ్రీనివాస్, రామకృష్ణ, లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC CAUTION NOTICE

That I am causening to the General Public hereby that, My client Cherupally Venkatesh, S/o. Cherupally Dasharatha, Kuntloor X Roads, Ku